# బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్

**(రిజిష్టర్డ్ నెం. 4896)**

**దాదా ఘోష్ భవన్, న్యూ ఢిల్లీ - 110 008**

**21-04-2010**

# అద్భుతంగా జరిగిన సమ్మె - అద్భుతమైన విజయం

# బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులందరికీ హృదయపూర్వక అభినందనలు మరియు కృతజ్ఞతలు

## సమ్మె వల్ల సాధించిన విజయాలు

- ❖ యూనియన్లతో చర్చించకుండా పెట్టుబడుల ఉపసంహరణ వుండదు.
- ❖ వి.ఆర్.ఎస్. వుండదు.
- ❖ ఔట్ సోర్సింగ్‌గానీ, అన్‌బండ్లింగ్ గానీ వుండవు.
- ❖ వేతన సవరణ పై డిఓటి అనుమతి 15 రోజుల లోపు లభిస్తుంది.
- ❖ డిజిఎం / మేనేజ్‌మెంట్ ట్రైనీల నియామకం.
- ❖ 1.1.2007 ముందు బిఎస్ఎన్ఎల్‌లో రిటైరైన ఉద్యోగుల పెన్షను రివిజను కేంద్ర మంత్రివర్గ అనుమతికి పంప బడుతుంది.
- ❖ మూడు కోట్ల మొబైల్ లైన్ల పరికరాలను ఈ సంవత్సరంలో అందుబాటులోనికి తేవడం జరుగుతుంది.
- ❖ బిఎస్ఎన్ఎల్ మేనేజ్‌మెంటు 78.2% ఐడిఏ విలీనం పై నిర్ణయం తీసుకుంటుంది.

ప్రియమైన కామ్రేడ్స్,

బిఎస్ఎన్ఎల్‌ను కాపాడడానికి, అందులో పనిచేసే ఉద్యోగులకు రక్షణ కల్పించడానికి 20.4.2010న జరిగిన సంపూర్ణమైన సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులకు, సమ్మెకు మద్దతుగా నిలిచిన అందరికీ బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ కేంద్ర కార్యవర్గం మనఃపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తోంది.

20.4.2010న ఉదయం ఆరు గంటలకు సమ్మె ప్రారంభం కాగానే బిఎస్ఎన్ఎల్ ఆఫీసుల ముందు వందలాది మంది అధికారులు, మరియు నాన్ ఎగ్జిక్యూటివ్‌లు గుమిగూడి తమ డిమాండ్లకు మద్దతుగా స్లోగన్స్ ఇచ్చారు. ఉదయం తొమ్మిది గంటల కంతా అందరు ఉద్యోగులూ గుమిగూడారు. పెద్ద నగరాలైన కలకత్తా, చెన్నై, బెంగుళూరు, హైదరాబాదు, పూనా, లక్నో, పాట్నా, భువనేశ్వర్, భోపాల్, తిరువనంతపురం లాంటి అనేక నగరాలలో వేలాదిమంది ఉద్యోగులు సమ్మెకు మద్దతుగా నిలిచారు. అన్ని ఆఫీసులు, ఎక్ఛేంజిలు నిర్మానుష్యమైపోయాయి. అనేక ఆఫీసులు తాళాలు తీసేవారు లేక అలాగే వుండిపోయాయి. ఐక్య కార్యాచరణ కమిటీ బ్యానర్లు, ఐక్యవేదికలోని వివిధ యూనియన్లు మరియు అసోసియేషన్ల జెండాలు, బ్యానర్లు ఆఫీసుల పరిసరాలలో ఎగురుతూ కనిపించాయి. తమ డిమాండ్లకు మద్దతుగా ఉద్యోగులు నినాదాలు చేసారు. తమ డిమాండ్ల సాధన కోసం బిఎస్ఎన్ఎల్ అధికారులు మరియు నాన్ ఎగ్జిక్యూటివ్‌ల సమైక్యతా వెల్లువ సంపూర్ణంగా ఈ సందర్భంగా ప్రతిబింబించింది. అనేక ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వ పోస్టల్, రాష్ట్ర ప్రభుత్వ, ఇన్సూరెన్స్ మరియు ఇతర పిఎస్‌యుల ఉద్యోగులు, పెన్షనర్స్ అసోసియేషన్లు సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. అనేకచోట్ల ఉద్యోగులను ఉద్దేశించి కేంద్ర ట్రేడ్ యూనియన్ల నాయకులు ప్రసంగించారు.

అన్ని కేంద్ర ట్రేడ్ యూనియన్లు, ఐఎన్‌టియుసి, బిఎంఎస్, సిఐటియు, ఎఐటియుసి, హెచ్‌ఎంఎస్, టియుసిసి, యుటియుసి, ఎఐయుటియుసి సమ్మెకు మద్దతు తెలుపుతూ తీర్మానాలు చేసారు. చండీఘడ్‌లో జరిగిన సిఐటియు అఖిల భారత సమావేశాలలో సమ్మెకు సంపూర్ణ మద్దతు నివ్వాలని తమ శాఖలను ఆదేశించింది. అఖిల భారత ఇన్సూరెన్సు ఉద్యోగుల అసోసియేషన్ తమ శాఖలను బిఎస్ఎన్ఎల్ ఆఫీసుల ముందు ప్రదర్శనలు నిర్వహించవలసిందిగా ఆదేశించింది. అఖిల భారత బిఎస్ఎన్ఎల్ డిఓటి పెన్షనర్ల అసోసియేషన్ మరియు బిఎస్ఎన్ఎల్ క్యాజువల్ మరియు కాంట్రాక్ట్ వర్కర్ల ఫెడరేషన్ సమ్మెకు మద్దతు ప్రకటించాయి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య మరియు ఎన్ఎఫ్‌పిఇ కూడా సమ్మెకు మద్దతు ప్రకటించాయి. అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య కూడా సమ్మెకు మద్దతు ప్రకటించింది.

అన్ని వర్గాల నుండి సమ్మెకు సంపూర్ణ మద్దతు రావడానికి కారణం, సమ్మె డిమాండ్లు కేవలం బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకే కాకుండా, అందరికీ సంబంధించినవి కావడం మరియు ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎదురించేవి కావడం వల్లనే సాధ్యమయింది. ఉద్యోగుల మరియు అధికారుల సంపూర్ణ ఐక్యతతో ఐక్య కార్యాచరణ సమితి ఏర్పాటు వల్ల కూడా ఈ విజయం సాధ్యమయింది.

రాజ్యసభలో పార్లమెంటు సభ్యుడు కా॥ తపన్‌సేన్ ప్రధానమంత్రి వుండగా ఈ సమస్యను లేవనెత్తారు. లోక్‌సభలో ఈ సమస్యను కా॥ బాసుదేవ్ ఆచార్య, ఎం.పి. లేవనెత్తారు.

మేనేజ్‌మెంటులో కంగారు మొదలైంది.  కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ ఎ. రాజా వెంటనే జెఎసితో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో శ్రీ పి.జె. థామస్, సెక్రటరీ డిఓటి, శ్రీ ఎస్.సి. మిశ్ర, మెంబర్ సర్వీసెస్, శ్రీ కులదీప్ గోయల్, ఛైర్మన్, బిఎస్ఎన్ఎల్, శ్రీ గోపాల్‌దాస్, డైరెక్టర్, హెచ్ఆర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

ఈ సమావేశం 20.4.2010 ఉదయం 11 గంటలకు ప్రారంభమైంది. ఐక్యవేదిక కన్వీనరు కా॥ వి.ఎ.ఎన్. నంబూదిరి డిమాండ్ల పై కంటితుడుపు హామీలు పనిచేయవనీ, తగు నిర్ణయాలు కావాలని కోరారు. సమ్మె డిమాండ్ల పై దాదాపు రెండున్నర గంటల పాటు సవివరమైన చర్చ జరిగింది. పార్లమెంటు సమావేశాలలో పాల్గొనవలసి వున్నా కూడా మంత్రి ఐక్యవేదిక డిమాండ్లనూ, వారి వాదననూ ఓపిగ్గా విన్నారు.

## కమ్యూనికేషన్ల మంత్రి ఇచ్చిన ప్రధానమైన హామీలు

1. ఐ.టి.ఎస్. ఆఫీసర్ల విలీనం పై క్యాబినెట్ మెమో తయారుచేసి, సంబంధిత మంత్రిత్వ శాఖలకు పంపి నాల్గు నెలల లోపు పూర్తి చేస్తారు.
2. ఈలోగా బిఎస్ఎన్ఎల్ డిజిఎం మరియు మేనేజ్‌మెంటు ట్రైనీల నియామకాల ప్రక్రియను ప్రారంభిస్తుంది. ఎంతమందిని నియమించాలో మేనేజ్‌మెంటు నిర్ణయిస్తుంది.
3. యూనియన్ల వ్యతిరేకతను దృష్టిలో వుంచుకొని, బిఎస్ఎన్ఎల్‌లో పెట్టుబడుల ఉపసంహరణ పై ఒక నిర్ణయం తీసుకునే ముందు యూనియన్లతో చర్చించి, వారిని విశ్వాసంలోకి తీసుకుంటారు.
4. అలాగే విఆర్ఎస్ విషయంలో కానీ, సాంకేతిక పరికరాల ఔట్ సోర్సింగ్‌లో గానీ, నిర్ణయం తీసుకొనే ముందు యూనియన్లతో చర్చిస్తారు.
5. పరికరాలు కొనుగోలు విషయంలో, రెండు కోట్ల లైన్ల పరికరాలు ఇప్పటికే ఇన్‌స్టలేషన్‌లో వున్నాయనీ, మరో కోటి లైన్ల పరికరాలను వెంటనే కొనుగోలు చేస్తారు.
6. 1.1.2007 కంటే ముందు రిటైరైన ఉద్యోగులకు ఐడిఏ పెన్షను రివిజను అంశం వెంటనే సెటిల్ చేయాలని బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ వాదించింది. ఈ విషయంలో కేంద్ర మంత్రివర్గ ఆమోదం తప్పనిసరి అనీ, కనుక క్యాబినెట్ మెమోను ఈ నెలాఖరులోపు తయారుచేస్తామనీ మంత్రి హామీ ఇచ్చారు. ఈ క్యాబినెట్ మెమోను వివిధ మంత్రిత్వ శాఖలకు పంపి రాబోయే మూడు నెలలలో ఈ ప్రక్రియను పూర్తి చేస్తారు.
7. శాఖలకు పంపి రాబోయే మూడు నెలలలో పూర్తిచేస్తారు. వేతన సవరణ పై డిఓటి చేస్తున్న ఆలస్యాన్ని మంత్రి దృష్టికి తీసుకు రాగా, 15 రోజులలోగా ఈ అంశాన్ని పరిష్కరించాలని ఆయన ఆదేశించారు.
8. 78.2% డి.ఎ. విలీనం అంశం కూడా యూనియన్‌తో చర్చించి పరిష్కరించాలని ఆయన సూచించారు.

డ్రాఫ్ట్ మినిట్స్ అందిన వెంటనే ఐక్యవేదిక సమావేశమై సమ్మెను విరమించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని కమ్యూనికేషన్ల మంత్రికి తెలియజేయగా, డ్రాఫ్ట్‌మినిట్స్ అందజేసారు. ఆ విధంగా అద్భుతంగా విజయవంతమైన సమ్మె 15.30 గంటలకు ముగిసింది.

## సమ్మె వల్ల సాధించిన ప్రగతి

సమ్మె నోటీసును చాలా సాధారణంగా తీసుకున్న మేనేజ్మెంట్, సమ్మె ఉధృతం చూసి మేల్కొనక తప్పలేదు. కాలపరిమితితో కూడిన ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

పెట్టుబడుల ఉపసంహరణ, ఔట్ సోర్సింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ షేరింగ్, విఆర్ఎస్ మొదలైన అంశాలను ఎట్టి పరిస్థితులలో ఉద్యోగులు అంగీకరించరని గట్టిగా చెప్పడం జరిగింది. ఈ సమ్మె వల్ల ఈ విధానాలను ప్రస్తుతానికి ఆపగలిగాం. పై విషయాల పై ఎలాంటి నిర్ణయాలు తీసుకొనే ముందైనా యూనియన్లను సంప్రదిస్తారు. 21.4.2010న సమావేశమై బిఎస్ఎన్ఎల్ ఐ.పి.ఓ విషయమై ఒక నిర్ణయం తీసుకోవాల్సిన టెలికాం కమీషన్ సమావేశం ఈ పరిణామాల నేపథ్యంలో వాయిదా పడింది. దీనితోనే మనం సంతృప్తి చెందరాదు. ప్రభుత్వం పై విషయాలపై ఎప్పుడు ముందడుగు వేసినా, పోరాటానికి సిద్ధంగా ఉండాలి. గత కొన్ని సంవత్సరాలలో బిఎస్ఎన్ఎల్‌లో పెట్టుబడుల ఉపసంహరణ ప్రయత్నాలను బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో జాయింట్ ఫోరం/ఐక్యవేదికలు తిప్పికొట్టడం ఇది మూడవసారి.

ఈ విధంగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తాత్కాలికంగా ఈ సమ్మె వల్ల ఆపగలిగాం.

## ఐక్యత కోసం పోరాటం - పోరాటం కోసం ఐక్యత

ఐక్యవేదిక ఆధ్వర్యంలో కుదిరిన ఈ ఐక్యతను ఇక ముందు పోరాటాలలో కూడా కొనసాగించవలసి వుంది. మొదటి నుండి చివరి వరకూ తీసుకున్న ప్రతి నిర్ణయం కూడా ఐక్యవేదికలో ఏకగ్రీవమే. ప్రతి యూనియన్ అనేక సూచనలు చేసినా నిర్ణయాలు ఏకగ్రీవంగా తీసుకోవడం జరిగింది. కనుకనే ఈ ఐక్యత చాలా విలువైనది మరియు దీన్ని కొనసాగించవలసిన అవసరం వుంది.

కామ్రేడ్స్,

ప్రభుత్వం అవలంబిస్తున్న నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు ఐక్యంగా సాగించిన చారిత్రాత్మక సమైక్య పోరాటంలో మనం భాగస్వాములం. ఈ పోరాట ఫలితాలు ఇతర ప్రభుత్వరంగ సంస్థలు ఆసక్తిగా గమనించాయి. ఉద్యోగ వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను పోరాటాల ద్వారా ఎలా అడ్డుకోవచ్చో ఈ పోరాటం ద్వారా మనం నిరూపించాం.

వేతన సవరణ ఉత్తర్వులు ఆలస్యం కావడం వల్ల ఉద్యోగులు అసంతృప్తితో వున్నారు. మంత్రివర్యులు 15 రోజుల లోపల డిఓటి అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. అనుమతి లభించిన అనంతరం కొద్ది రోజులలోపలే ఉత్తర్వులు వెలువడతాయి. ఈ సందర్భంగా ఈ పోరాటానికి మద్దతు ప్రకటించిన సోదర ఆర్గనైజేషన్లకూ, కేంద్ర ట్రేడ్ యూనియన్లకూ హృదయపూర్వక కృతజ్ఞతలు. పార్లమెంటులో ఈ అంశాన్ని లేవనెత్తిన కా॥ బాసుదేవ ఆచార్య, తపన్‌సేన్‌లకు కృతజ్ఞతలు.

ఆమోదయోగ్యమైన ఒప్పందం కుదరటంతో ఐక్యవేదికతో చర్చించేందుకు సమయం కేటాయించిన కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ ఎ. రాజజా సమయోచిత జోక్యాన్ని అభినందిస్తున్నాం. అన్నిటికంటే ముఖ్యంగా బిఎస్ఎన్ఎల్‌లోని ప్రతి ఉద్యోగి తమ సంపూర్ణ భాగస్వామ్యాన్ని ఈ సమ్మెలో అందించినందుకుగానూ అభినందనలకూ, కృతజ్ఞతలకు అర్హులు.

**కార్మిక ఐక్యత వర్ధిల్లాలి!**

**ఐక్యత కోసం పోరాటం**

**పోరాటం కోసం ఐక్యత**

**ప్రగతి కోసం పోరాటం మరియు ఐక్యత**

విప్లవాభినందనలతో

**వి.ఎ.ఎన్. నంబూదిరి**

జనరల్ సెక్రటరీ

బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్